షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 10 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

# 4 కోట్ల ప్రజల భావోద్వేగం



- ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ మాస్ వార్నింగ్
- తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదు
- చరిత్ర ఉన్నంత వరకు తెలంగాణ తల్లి నిలిచిపోవాలి: అసెంబ్లీలో రేవంత్ రెడ్డి
- తెలంగాణను ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అన్న రేవంత్
- 4 కోట్ల ప్రజల భావోద్వేగం తెలంగాణ తల్లి అని వ్యాఖ్య
- చాకలి ఐలమ్మ, సమ్మక్క, సారలమ్మల స్ఫూర్తితో విగ్రహాన్ని రూపొందించామని వెల్లడి

హైదరాబాద్


తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి, కోట్లాది ప్రజల ఆంకాంక్షలను సోనియాగాంధీ నెరవేర్చారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. మన దశాబ్దాల కలను నెరవేర్చిన గొప్ప నాయకురాలు సోనియా అని కితాబునిచ్చారు. సోనియా 78వ జన్మదినం సందర్భంగా ఆమెకు తెలంగాణ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. డిసెంబర్ 9 తెలంగాణకు పర్వదినమని... 2009 డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి ప్రకటన వచ్చిందని ఆయన చెప్పారు. నా తెలంగాణ... కోటి రతనాల వీణ అన్న దాశరథి మాటలు సత్యమని అన్నారు. ఏ జాతికైనా ఆ జాతి అస్తిత్వమే గుర్తింపు అని చెప్పారు. అసెంబ్లీలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. "తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది..ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పోరాటంలో సకల జనులను ఏకం చేసింది తెలంగాణ తల్లి అని రేవంత్ అన్నారు. ప్రజలను నిరంతరం చైతన్యపరిచి, లక్ష్యసాధన వైపు నడిపిన తల్లి తెలంగాణ తల్లి అని చెప్పారు. తెలంగాణ తల్లికి గుర్తింపు లేదని... ప్రజాపోరాటాలకు ఊపిరి పోసిన మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. సచివాలయం ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ తల్లి అంటే కేవలం భావన మాత్రమే కాదని... 4 కోట్ల ప్రజల - మిగతా3లో



## రాష్ట్రాన్ని సంక్షేమం వైపు

# నడిపిస్తున్నాం

- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా 'టీఎస్'ను 'టీజీ'గా మార్చాం
- ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్న సీఎం
- ఉద్యమం రోజుల్లో 'టీజీ' అని రాసుకున్నామని వెల్లడి
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి
- సచివాలయం ప్రాంగణంలో 20 అడుగుల కాంస్య విగ్రహం ఆవిష్కరణ
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
- అందెశ్రీని సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి



# మా తడఖా చూపిస్తాం..



- సుల్తాన్ బజార్ ఏసీపీ, సీఐ క్షమాపణలు చెప్పాల్సిందే..
- లేదంటే రేవంత్ రెడ్డికి మా తడఖా ఏంటో చూపిస్తాం.. ఆశాల వార్నింగ్
- అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు తమకు రూ. 18 వేలు ఫిక్స్‌డ్ జీతాలు ఇవ్వాలని నిరసన
- పోలీసులు తమకు క్షమాపణలు చెప్పకపోతే పరిస్థితి వేరేలా ఉంటదని ఆశా వర్కర్లు హెచ్చరిక

## ఏడాదిలో ఏం చేయకపోయినా సంబురాలా..



- కాంగ్రెస్ సర్కారుపై ఎమ్మెల్సీ కవిత ఫైర్
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇవ్వగలిగినన్ని హామీలు ఇచ్చింది
- వారి హామీలను నమ్మి ప్రజలు అధికారం కట్టబెడితే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం మినహా మరే ఒక్క హామీని కూడా ప్రభుత్వం నిలబెట్టుకోలేదు

## ఎల్ఐసీ ఏజెంట్లుగా మహిళలు



- మహిళలకు గుడ్ న్యూస్..
- ఎల్ఐసీ బీమా సఖి యోజన పథకం ప్రారంభం
- ప్రతి రంగంలోనూ మహిళలు రాణించేలా చేసేందుకు కట్టుబడి ఉన్నాం
- లింగ సమానత్వం, వివిధ రంగాల్లో మహిళా సాధికారతను మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు ఈ పథకాన్ని తీసుకువచ్చాం"
- భారతీయ గ్రంథాలు తొమ్మిదో సంఖ్యను అత్యంత శుభప్రదంగా భావిస్తాయి

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా



- రేపటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం
- ప్రస్తుతం రెవెన్యూ శాఖ కార్యదర్శిగా ఉన్న సంజయ్ మల్హోత్రా
- మల్హోత్రా నియామకానికి కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఆమోదం
- ఆర్బీఐ 26వ గవర్నర్‌గా మూడేళ్ల పాటు కొనసాగనున్న మల్హోత్రా

## చరిత్రకు దర్పణంగా

# తెలంగాణ తల్లి

- తల్లి రూపకల్పనపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని అనుకున్నాం
- ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉన్నారు
- రూల్స్‌కు విరుద్ధంగా తాము కూడా సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరిగిందన్నారు.
- మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్

మన చరిత్రకు దర్పణంగా తెలంగాణ తల్లిని రూపొందించామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తల్లి రూపకల్పనపై అసెంబ్లీలో బీఆర్ఎస్ మాట్లాడుతుందని అనుకున్నామని.. ఉద్దేశపూర్వకంగానే సభకు దూరంగా ఉన్నారని మండిపడ్డారు. రూల్స్‌కు విరుద్ధంగా తాము కూడా సభకు రాకుండా అడ్డుకునే ప్రయత్నం జరిగిందన్నారు. ఈ ఒక్క రోజు రాజకీయాలు పక్కన పెట్టిన ఆవిష్కరణలో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ నేతలను మంత్రి శ్రీధర్ బాబు కోరారు.

**బతుకమ్మ ఉంటే బాగుండేది: బీజేపీ ఎమ్మెల్యే**

తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో అన్ని పార్టీలతో చర్చించి నిర్ణయం తీసుకుంటే బాగుండేదని బీజేపీ ఎమ్మెల్యే పాయల శంకర్ అభిప్రాయపడ్డారు. "తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ - మిగతా3లో



## ఈ సెషన్‌లోనే పార్లమెంట్ ముందుకు 'వన్ నేషన్.. వన్ ఎలక్షన్' బిల్లు

- ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని సర్కారు యోచన
- లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా ఒకే దఫా ఎన్నికలు నిర్వహించడం కోసం ఈ బిల్లును తీసుకొచ్చిన కేంద్రం
- ప్రభుత్వం నియమించిన కమిటీ ఈ బిల్లుకు సంబంధించి పలు సిఫారసులు చేసింది.

## హుజురాబాద్ లో మాజీ సర్పంచుల

# అరెస్టులు అనైతికం అన్యాయం-బింగి కరుణాకర్



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి డిసెంబర్ 09** హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు గ్రామ పంచాయతీలో ప్రజలకు నోట్లో నాలికలా మెలిగి ఏ అవసరం ఉంటే ఆ అవసరాలు తెచ్చి మౌలిక వసతుల్లో భాగంగా సీసీ రోడ్లు గ్రామ పంచాయతీ భవనాలు వైకుంఠధామాలు చెత్త సేకరణ షెడ్లు మురికి కాలువలు వీధి దీపాలు ఏర్పాట్లు చేసి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించి తమ జేబులకు చిల్లులు పెట్టుకున్న సర్పంచులు తాము చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి బిల్లుల కోసం పాత ప్రభుత్వం ఇవ్వకపోగా ప్రస్తుత ప్రభుత్వం ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు సర్పంచ్ ల బాధలు తెలుసు సర్పంచ్ ల బిల్లులు చెల్లించాల్సిన కేసీఆర్ ఇస్తలేడు మేము వచ్చిన వెంటనే ఇస్తామని చెప్పి మళ్లీ మోసం చేసే పరిస్థితిని ఏర్పరిచారు మా బిల్లులు మాకు ఇవ్వండి ఆర్థికంగా చితికి పోతున్నాం అప్పుల బాధలు భరించలేకపోతున్నాం మా బాధలు చెప్పుకోవడం కోసం వెళ్తుంటే అర్ధరాత్రి వచ్చి అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచడం ఎంత వరకు సమంజసం అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. సర్పంచ్ లు వారి భార్య పిల్లల బంగారు ఆభరణాలు బ్యాంకులో తాకట్టు పెట్టి అక్కడ అందిన కాడ అప్పులు చేసి గ్రామాలను అభివృద్ధి చేస్తే గత ప్రభుత్వం పెండింగ్ బిల్లులను చెల్లించలేదు పైగా ఈ ప్రభుత్వం కూడా చెల్లించకుండా మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తుంది ఇబ్బంది పెట్టిన కెసిఆర్ మట్టి కొట్టుకు పోయాడు ఇప్పుడు రేవంత్ రెడ్డికి కూడా అదే పరిస్థితి దాపురిస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సర్పంచ్ లకు రావాల్సిన ఎంజిఎన్ఆర్ ఈజిఎస్ గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్ మరియు వివిధ రకాల గ్రాంట్ లతో నిలిపి వేసిన చెక్కులను బిల్లులను అన్నిటిని తక్షణమే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఒక్కొక్క సర్పంచు దాదాపు గా 30,40 లక్షల రూపాయలు నుండి 50 లక్షల వరకు కూడా పెండింగ్ లో ఉన్న సర్పంచ్ లు ఉన్నారు ఆర్థికంగా చితికి పోయిన సర్పంచుల బిల్లులు చెల్లించకుంటే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురుస్తుంది కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలక్షన్ లకు ముందు సానుభూతి చూపించిన స్పందించి సర్పంచ్ లు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు అరెస్టు అయిన వారిలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు తుమ్మనపల్లి మాజీ సర్పంచ్ ప్రతాపరెడ్డి రాంపూర్ మాజీ సర్పంచ్ మనోహర్ ధర్మరాజు పల్లి మాజీ సర్పంచ్ పాకాల లక్ష్మారెడ్డి కాట్రపల్లి మాజీ సర్పంచ్ నిరోషా కిరణ్ వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ తిరుమల తిరుపతి తదితరులు ఉన్నారు

## మహాదేవ్ పూర్ మండల

# స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ లో విజేతలు

**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి డిసెంబరు 09:** స్థానిక బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ లో మండలం లోని ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు ఈ టాలెంట్ టెస్టులో ఇంగ్లిష్ మీడియం ఎ.విగ్నేష్ జడ్పి హెచ్ ఎస్ బాలికల మహాదేవ్ పూర్ ప్రథమ స్థానం పి.అభినేశ్వర్ మణి జడ్పీ హెచ్ ఎస్ సూరారం ద్వితీయ స్థానం సాధించారు. అదేవిధంగా తెలుగు మీడియంలో కె .అలేఖ్య జడ్పీ హెచ్ ఎస్ కాళేశ్వరం ప్రథమ స్థానం, కె .వంశీకృష్ణ జడ్పీ హెచ్ ఎస్ బాలుర మహాదేవ పూర్ ద్వితీయ స్థానాలు సాదించారు. ప్రథమ ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఈనెల 18 తేదీ న భూపాలపల్లిలో జరగబోయే జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో పాల్గొంటారు . ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాల్నే ప్రకాష్ బాబు ప్రశ్న పత్రాలు పరీక్ష ప్రారంభించిన సందర్భంగా మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్టు ల వల్ల విద్యార్థులలో ఉన్న ప్రతిభ బయటకు వస్తుందన్నారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా స్కూల్ కాంప్లెక్స్ జడ్పీ



హెచ్ ఎస్ బాలురు మహాదేవ పూర్ ప్రధానోపాధ్యాయులు బి.రాజిరెడ్డి బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీనివాస్ తిరుపతి రెడ్డి భాస్కర్ సువర్ణ మేరీ బాయి పద్మ లు పాల్గొన్నగ టీబీ ఎస్ఎఫ్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు బి.ప్రభాకర్ రెడ్డి విజేతలకు జ్ఞాపికలు అందించి అభినందించారు.

## పెద్ద పాపయ్య పల్లి లో

## ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచి స్పందన







**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 09:** పెద్ద పాపయ్య పల్లి గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదు శంకర కంటి హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి పరీక్షలు అవసరమైన వారికి కళ్ళద్దాలు,చుక్కల మందులు అందజేశారు ఇట్టి కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుండి గ్రామస్థులు కంటి పరీక్షలు చేయించుకున్నారు, కంటి పరీక్షలు చేయించుకున్న వారిలో 50 మందికి ఆపరేషన్ అవసరం ఉండగా హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి తరలించారు వారికి ఆపరేషన్ చేయించి పంపిస్తామని జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి సరిత – జైపాల్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి కి పెద్ద పాపయ్య పల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రామ్ కి వైద్యుల ముకుంద రెడ్డి చల్లూరి సమ్మయ్య సంగెం సత్యనారాయణ,పోసు శ్రీనివాస్ గ్రామస్థులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హుజురాబాద్ లో ఘనంగా

## సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి డిసెంబర్ 09:** అరవై యేండ్ల తెలంగాణ కలను సాకారం చేసిన శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలను హుజురాబాద్ పట్టణంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి రాజేశ్వరి-స్వామి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి కిరణ్ నేరేళ్ళ మహేందర్ గౌడ్ తుమ్మనపల్లి పిఎ సిఎస్ చైర్మన్ కౌర్ సుగుణాకర్ రెడ్డి కుమార్ మేకల తిరుపతి కొలిపాక శంకర్ వడ్లూరి విజయ్ కుమార్ సొల్లు బాబు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మిడి దొడ్డి రాజు హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఖాజీపేట శ్రీనివాస్ ఆలేటి సుశీల లంకదాసరి లావణ్య యేముల పుష్పలత సందమల్ల బాబు దుబాసి బాబు మిడి దొడ్డి శ్రీనివాస్ ఎర్ర రవీందర్ ఎర్ర రమేశ్ ఉప్పు శ్రీనివాస్ పటేల్ ఖలీద్ హుస్సేన్ సమ్మెట సంపత్ సాంబయ్య కిరణ్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు బండ నవీన్ మేకల రాజు కుమార్ కడారి తిరుమల రాం శంకర్ గౌడ్ మండ సాయి గంటా కిరణ్ రెడ్డి ఎండి అఫ్సర్ ఎండి చాంద్ పాషా ఎండి ఇమ్రాన్ టేకుల శ్రావణ్ మల్లీశ్వరి పుల్ల రాధ రిబ్కా రేణుకా సునిత ఎండి సాదిక్ సందీప్ కుమార్ రాజ్ కుమార్ చందు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డ గూడూరులో

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి డిసెంబరు 09:** అడ్డ గూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్ బొమ్మ గాని లక్ష్మయ్య, బైరెడ్డి అశోక్ రెడ్డి, మేకల పవన్ బాలెంల మహేందర్ బండ నరేందర్ ఎలిజాల కిరణ్, ఉడుగు మల్లేష్, బాలెంల జీవన్, దాసరి వీర లక్ష్మి, గుత్తా వినోద, పసునూరి లక్ష్మి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం ఎప్పుడు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అల్వాల వీరయ్య



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి డిసెంబర్ 09:** ఆంధ్ర తెలంగాణ పునర్విభజన చట్టంలో బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని హామీ హామీ మేరకు వెంటనే బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, డిసెంబర్ 9న మరిపెడ మండల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల కమిటీ సభ్యులు కందాల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ విభజన చట్టంలోని క్లాస్ 13 లో ప్రభుత్వ రంగ సంస్థ అయినా సేల్ ఆధ్వర్యంలో 30 వేల కోట్లతో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని స్పష్టంగా ప్రకటించారు దీనికి సంబంధించిన ప్రక్రియ ఆరు నెలల్లో ప్రారంభిస్తామని టాస్క్ ఫోర్స్ విజిలెన్స్ కమిటీలు వేస్తూ సర్వే చేస్తూ 10 సంవత్సరాలు గడిపి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ పెట్టలేమని బిజెపి ప్రకటించి ప్రజల్ని మోసం చేసింది అన్నారు మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం మహబూబాబాద్ గూడూరు కొత్తగూడ గార్ల ప్రాంతంలో 1,50,000 ఎకరాల లో విలువైన ఖనిజ నిక్షేపాలు ఉన్నాయి భయ్యారానికి పది కిలోమీటర్ల దూరంలో ఉక్కు పరిశ్రమకు అవసరమైన డోలమైట్ గనులున్నాయి బయ్యారం పెద్ద చెరువు ను గోదావరి జలాలతో అనుసంధానం చేసుకొని ఉపయోగించుకోవచ్చు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయి వెనకబడ్డ మహబూబాబాద్ జిల్లాలో వెంటనే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని డిమాండ్ చేశారు లేకపోతే పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని వారన్నారు డిసెంబర్ 10 నుండి 20 వరకు ఇంటింటికి సిపిఎం పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై సర్వే నిర్వహిస్తున్నట్టు వారన్నారు ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ మండల నాయకులు బాణాల రాజన్న కొండ ఉప్పలయ్య దొంతు మమత నందిపాటి వెంకన్న శాఖ కార్యదర్శి షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

## గీతాంజలి విద్యార్థులు సోచ్ బ్లైండ్

## ఫౌండేషన్ కు 65 వేల 752 రూపాయలు వితరణ



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి డిసెంబరు 09:** నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు హైదరాబాద్ సోచ్ బ్లైండ్ ఫౌండేషన్ కు తమ వంతు చేయూత గా 65 వేల 752 రూపాయలు అందించారని పాఠశాల ప్రిన్సిపాల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ పిల్లలు సేవా గుణాన్ని ఇతరుల పట్ల దయా గుణాన్ని తోటి వారి పట్ల సహాయం చేసే తత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు ఇతరులకు సహాయం చేసే గుణాన్ని చిన్నప్పటి నుండే తల్లిదండ్రులు తమ పిల్లలకు అలవాటు చేయాలని సూచించారు. మా విద్యార్థులు సోచ్ బ్లైండ్ ఫౌండేషన్ విద్యార్థులకు తమ వంతుగా చేయూత అందించడానికి విరాళాలు సేకరించి సుమారుగా 65 వేల 752 రూపాయలు ఫౌండేషన్ యాజమాన్యానికి డిడి రూపంలో అందించినట్లు తెలిపారు. ఇంత మంచి కార్యక్రమంలో పాలుపంచుకున్న విద్యార్థులను తమ వంతు సహాయాన్ని అందించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ ఇన్చార్జి రాదా చైర్మన్ వేములపల్లి సుబ్బారావు సోచ్ బ్లైండ్ ఫౌండేషన్ మేనేజర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి ఆలయ కమిటీ

# హాల్ కు విరాళం అందజేసిన అఫ్రోజ్



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 09:** పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని ధర్మ శాస్త్ర అయ్యప్పస్వామి దేవాలయంలో కమిటీ హాల్ నిర్మాణం చేపట్టారు. పెబ్బేరు పట్టణానికి చెందిన ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.అఫ్రోజ్ రూ.5,016 ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఆయన మాట్లాడుతూ... గతంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించే వాడినని ఈసారి తన వంతుగా నిర్మాణానికి విరాళం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ నాయకులు అమేర్ మస్తాన్,జయరాజ్,సలాం,మహబూబ్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన మండల విద్యాధికారి ని

## శాలువాతో సన్మానించిన కార్యాలయ సిబ్బంది



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి డిసెంబరు 09:** భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండల కేంద్రంలో నూతన మండల విద్యాశాఖాధికారి బాల్నే ప్రకాష్ బాబు సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను కార్యాలయంలో సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ ప్రకాష్ బాబు మాట్లాడుతూ పి ఆర్ టి యు తెలంగాణ ఉపాధ్యాయ సంఘానికి కృతజ్ఞత తెలుపుతూ విద్యాధికారులకు ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ సంఘాలు స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడం లో కీలక పాత్ర వహించాలని అలాగే విద్యాభివృద్ధి లో కీలకంగా మారాలని ఎక్కడ లోపాలు కనిపించినా అధికారుల దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయ సంఘాలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టి యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల శ్రీనివాస్ పసుల శంకర్ మండల విద్యా వనరుల కేంద్ర సిబ్బంది సిసిఓ రాజు మెసెంజర్ శ్రీనివాస్ సిఆర్పి మహేష్ ఉపాధ్యాయురాలు స్పందన అంజుమ్ పూర్ణిమ ఉపాధ్యాయులు వలి భాషా మల్లేశం ఎల్కటి శరత్ దేవేందర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం - ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 09:** పెబ్బేరు మండలం లోని రామమ్మపేట గ్రామంలో ఇరువై లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి భూమి పూజ చేశారు. ప్రతి గ్రామ పంచాయతీకి పరిపాలన పరంగా సిబ్బంది ఉండేందుకు భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నూతన భవనాలను నిర్మింప జేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని మరిచిపోయారని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాల్లో భాగంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని,గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల్లో విద్య ,వైద్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. రామమ్మపేట గ్రామానికి బిటి రోడ్డు త్వరలోనే చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## కేసీఆర్ కుటుంబమే తెలంగాణ సాధించారన్న అపోహలను వీడాలి

**ఒక చేత్తో అభయమిస్తూ మరో చేత్తో తెలంగాణ పంటలను గుర్తు చేస్తూ తెలంగాణ తల్లి విగ్రహం**

**సోనియాగాంధీ కలలు కన్నా తెలంగాణ గడిచిన 10 ఏళ్లలో విధ్వంసం అయింది**

**అసెంబ్లీలో డోర్నకల్ శాసనసభ్యుడు ప్రభుత్వ చీఫ్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్**




**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, డిసెంబర్ 09:** తొలి రోజు అసెంబ్లీ సమావేశాలలో డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ

తెలంగాణ తల్లి రూపం పై మాట్లాడే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. ముందుగా త్యాగాల కుటుంబం, గాంధీ కుటుంబం నుంచి ఒక త్యాగమూర్తిగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అదే విధంగా తెలంగాణ సాయుధ పోరాటం తర్వాత అంతటి పోరాటం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం యావత్ తెలంగాణ ప్రజలు ముఖ్యంగా యువత అందులో అన్నీ సామాజిక వర్గాలు, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా ప్రాణ త్యాగాలు చేశారని గుర్తు చేశారు. దానికి చలించిన సోనియా గాంధీ ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు.ఆ తర్వాత సాధించుకున్న తెలంగాణలో మన తెలంగాణ యాస భాష సంస్కృతి అన్నింటిని దెబ్బతీసే విధంగా గత ప్రభుత్వం 10 సంవత్సరాలు కుట్రలు చేసిందని గుర్తు చేశారు. ఒక రాచరిక కుటుంబ పాలనను తలపించే విధంగా, ఒక నియంత నిరంకుశ పాలనను తలపించే విధంగా పది సంవత్సరాల పాటు ప్రజలను దోపిడీ చేశారని ఆరోజు తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన కుటుంబాలను విస్మరించారని ముఖ్యంగా మా గిరిజన సోదరులు భోజ్యా నాయక్ పరిగెడుతున్న రైలుకు ఎదురు వెళ్లి ప్రాణాలు వదిలాడు.మా డోర్నకల్ నియోజక వర్గ యువకుడు నవీన్ నాయక్ రైలు పట్టాలపై తలకాయ పెట్టి ప్రాణాలు కోల్పోయాడు. అలాంటి కుటుంబాలను ఆదుకున్న నాయకులను గత పది సంవత్సరాలలో చూడలేదు.ఆ రోజు వారు పార్టీ పరంగా తెలుగు తల్లిని తెలంగాణ తల్లిగా వారు ప్రకటించుకున్నారు తప్ప మరి అధికారికంగా ఎక్కడ తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టించిన పరిస్థితిని మనం తెలంగాణలో ఎక్కడ చూడలేదని ఆ తర్వాత తెలంగాణ పోరాట చరిత్రను మార్చే విధంగా కేవలం వారి కుటుంబమే సాధించిందని ఒక సందేశాన్ని ప్రజల్లోకి చేరవేయాలని కుట్రలో భాగంగా కెసిఆర్ కుటుంబం మరి గత పది సంవత్సరాలు వారి పాలన ద్వారానే మనం చూసామని ఏది ఏమైనా గానీ ఈరోజు ఒక నిరుపేద కుటుంబం నుంచి పుట్టిన ముఖ్యమంత్రి తెలంగాణ యావత్ గిరిజన దళిత బీసీ బడుగు బలహీన వర్గాల మాతృమూర్తులను తలపించే విధంగా సాధారణ మాతృమూర్తి లాగా తెలంగాణ తల్లిని ఆవిష్కరించడం జరిగింది అని తెలిపారు. తెలంగాణ ఖ్యాతిని మరిపించే విధంగా ప్రొఫెసర్ జయశంకర్ ప్రొఫెసర్ విద్యాసాగర్, ప్రొఫెసర్ కోదండరాం, ప్రొఫెసర్ సీతారాం నాయక్ లాంటి వారిని మరిపించే విధంగా కేవలం కెసిఆర్ కుటుంబమే రాష్ట్రాన్ని సాధించిందని వీళ్ళందర్నీ మరిపించే విధంగా వారి 10 సంవత్సరాల పాలన నియంత నిరంకుశ పాలనలా సాగిందని తెలిపారు.

## మదనా పురం మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత




**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబరు 09:** వనపర్తి జిల్లా మదనా పురం మండల కేంద్రంలో అశోక్ లైలాండ్ వాహనంలో తరలిస్తున్న 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు వాహనం స్వాధీనం చేసుకొని డ్రైవర్ విచారించగా లక్ష్మీనారాయణ తండ్రి పేరు వెంకటేష్ యజమాని ఎరుకలి బాలస్వామి అని చెప్పడంతో అక్రమ రేషన్ బియ్యాన్ని వెంటనే సివిల్ సప్లై అధికారి వేణు పంచనామా నిర్వహించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల లో మిల్లర్ల దోపిడిని అరికట్టాలి





**ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**

**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి డిసెంబరు 09:** రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల దోపిడిని అరికట్టి సకాలంలో రైతులకు బోనస్ తో కలిపి డబ్బులను అకౌంట్ లో జమ చేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఎంసీపీఐ (యు) ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం నర్సంపేట నియోజకవర్గం ఖానా పురం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి అనేక ఒడుదుడుకులను తట్టుకొని వరి ధాన్యాన్ని పండిస్తే మార్కెట్ సౌకర్యం సరిగా లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అయినా సరైన మద్దతు ధర బోనస్ లభిస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారని కానీ కొనుగోలు కేంద్రాల్లో సరైన కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం లో మిల్లర్ల చేతిలో బందీలైతున్నారన్నారు. కుంటి సాకులతో బస్తాకు రెండు కేజీల నుంచి ఐదు కేజీల వరకు కోత విధిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తూ దోచుకుంటున్నారని అదేమిటని రైతులు ప్రశ్నిస్తే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యంలో మాకు బియ్యం రావడంలేదని చెబుతున్నారని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, పరదాలు, తేమ యంత్రాలు అందుబాటులో లేవన్నారు. రోజుల తరబడి కొనుగోలు సెంటర్ లలో రోడ్లపైనే ధాన్యాన్ని ఆరబెట్టి కుప్పలు చేసి కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ కొరబడిందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు పోసిన ధాన్యంలో 10 శాతం కూడా కాంటాలు కాని వైనం నెలకొందని జిల్లాలోని అన్ని పీఏసీ ఎస్ ఐకేపీ కొనుగోలు సెంటర్ లలో ఇదే తంతు కొనసాగుతోందన్నారు. ధాన్యం కాంటాలు అయినా లారీల కోసం రైతులు వేచి చూడాల్సిన దుస్థితి దాపురించిందని వాతావరణ మార్పు, వర్ష సూచనతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. త్వరిత గతిన ధాన్యం కాంటాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కలకొట్ల యాదగిరి సంఘ నాయకులు గొర్రె సామ్యేల్ వీరన్న నరేష్ మల్లయ్య వివేక్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీ వల్లే తెలంగాణ- ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదు

**ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు**

**ఎమ్మెల్యే మేఘా రెడ్డి**





**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి డిసెంబరు 09:** సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. రాజీవ్ గాంధీ కుటుంబం దేశం కోసం ప్రాణాలు అర్పించిందని, కేటీఆర్ తెలంగాణ కోసం ఏం త్యాగం చేశారని ప్రశ్నించారు.ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్ర బోస్ చౌరస్తాలో సోమవారం పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి పాల్గొని ముందుగా కేక్ కట్ చేసి ఆయన మాట్లాడుతూ అధికారం కోల్పోయినా కేటీఆర్ లో ఏమాత్రం అహంకారం తగ్గలేదని,ఇప్పటి కైనా ఆయన పగటి కలలు కనడం మానుకోవాలని హితవు పలికారు.బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్ల దోపిడీ జరిగిందని,ఇక ఆ పార్టీ అధికారంలోకి వచ్చే ప్రసక్తే లేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఉందని కితాబు ఇచ్చారు. సీఎం రేవంత్ పాలనలో ఎలాంటి నిర్బంధం లేదని.. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా నిరసన తెలుపుకొనే అవకాశం ఉందని చెప్పారు.శాంతి భద్రతలకు భంగం కల్గించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి కౌన్సిలర్ లు అశ్విని సత్యనారాయణ, అక్కమ్మ,కాంగ్రెస్ నాయకులు వెంకటరమణ,రామిరెడ్డి, శ్రీహరి రాజు,ఎస్సీ సెల్ నాయకులు గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్,యుగేందర్ రెడ్డి, దయాకర్ రెడ్డి,మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడ్, నరసింహ నాయుడు సురేందర్ గౌడ్,వెంకటేష్ సాగర్, సత్యనారాయణ రెడ్డి, మల్లేష్ యాదవ్, కావలి బాలస్వామి,బాపనపల్లి రమేష్,గొడుగు పెద్ద ఎల్లస్వామి, మాజీ డైరెక్టర్ రాములు,శివ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షం

**మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి**



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి, డిసెంబర్ 09:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు,మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్,జిల్లా యూత్, పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మరిపెడ పట్టణ కేంద్రంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి ముఖ్య అతిధి గా హాజరై కేక్ కట్ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో శ్రీమతి సోనియా గాంధీ పాత్ర మరువలేనిది ఆమె ను తెలంగాణ సమాజం కలకాలం గుర్తు పెట్టుకుంటుంది అన్నారు, జన రంజకమైన పాలనతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరం పూర్తి చేసుకుందని రాబోయే నాలుగేండ్లు పేద ప్రజలు, మహిళలు, విద్యార్థులు, రైతులు ఉద్యోగార్థులు సబ్బండ వర్గాల శ్రేయస్సు కోసం మరింత మంచి పాలన అందిస్తామని అన్నారు,

పట్టణ అధ్యక్షులు తాజుద్దిన్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ విషం కక్కుతుందని ఇప్పటికే ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీ కి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ ఘోర ఓటమి చవి చూడక తప్పదన్నారు. జిల్లా యువజన కమిటీ ఉపాధ్యక్షుడు జరుపుల విజయ్ మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి మా యువజన కమిటీ తరపున శక్తి వంచన లేకుండా పని చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమములో కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు, మరిపెడ జిల్లా మైనారిటీ సెక్రటరీ ఎండి అఫ్సర్, మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్, మరిపెడ మండల యువజన కాంగ్రెస్ నాయకులు బానోత్ నరేష్ నాయక్, పట్టణ ఎస్సి సెల్ అధ్యక్షులు భాషిపంగు రవికాంత్, మండల యూత్ వైస్ ప్రెసిడెంట్ జాటోత్ సురేష్ నాయక్, గుండగాని వెంకన్న, బోర గంగయ్య గంగయ్య, బయ్య లింగయ్య, గుగులోత్ రవి నాయక్, షేక్ హబిబోద్దీన్, షేక్ అఫ్జల్, షేక్ అక్బర్,బంక ప్రమోద్, భూక్యా మెగా నాథ్, అఖిల్, బల్లెం రవి,బోడ రవి, అనంతగిరి రవి, బాణోతు చిన్న , అమృ నాయక్, బోడ రమేష్, బాణోతు నరేష్, కస్న నాయక్, షేక్ పాషా, షేక్ రహీమ్,జగదీశ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పద్మశ్రీ చింతకింది మల్లేశం ను సత్కరించిన మంత్రి తుమ్మల



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 09:** ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ అమీర్ పేట్ కమ్మ సంఘంలో సోమవారం జరిగిన విజయోత్సవ సభలో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఆసుయంత్రం సృష్టికర్త రాష్ట్రపతి అవార్డు గ్రహీత పద్మశ్రీ చింతకింది మల్లేశం సత్కారం అందుకున్నారు. చేనేత కళాకారుల అభ్యున్నతి కోసం పాటుపడుతూ చేనేత వ్యవస్థను ఉనికిని కాపాడుకోవడం లో మల్లేశం కృషి అభినందనీయమని మంత్రి తుమ్మల కొనియాడారు తన ఆలోచనా విధానంతో చేనేత నైపుణ్యతను ముందుకు తీసుకెళ్లడం గొప్ప విషయమన్నారు. మంత్రి వెంట తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమార్థపు మురళి తదితరులున్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ

# బిజెపి పార్టీ బూత్ అధ్యక్షులను నియామకం

**కరివేద మైహిపాల్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి**

**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబరు 09 :** తెలంగాణ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి అన్నారు. బీజేపీ జమ్మికుంట పట్టణ బూత్ కమిటీల ఎన్నికల సహా యోగి గా సోమవారం పట్టణం లోని పలు బూత్ కమిటీల నియామకం లో పాల్గొన్నారు.
163,వ బూత్ అధ్యక్షుడిగా వీణ వంక శివ, 164 బూత్ అధ్యక్షుడిగా బల్సుకూరి సురేష్,165వ బూత్ అధ్యక్షులుగా వేముల జగన్ ,166వ బూత్ అధ్యక్షుడిగా ఉడుగుల మహేందర్, 204 వ బూత్ అధ్యక్షుడిగా ఎనమనగండ్ల రామస్వామి నీ నియమించారు నూతనంగా నియామకమైన బూత్ అధ్యక్షులను మహిపాల్ రెడ్డి అభినందించారు, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలుచుకొని మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకొనే విధంగా ఇప్పటి నుండే కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లాలని తెలిపారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీ ల పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం జరిగిందని మహిపాల్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీలపై ప్రజలకు తెలియజేసి,బీజేపీ పార్టీ ఎదుగుదలకు కృషి చేయాలని మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపు రవి, పట్టణ ఉపాధ్యక్షురాలు ఇటుకాల స్వరూప, తూడి రవిచందర్ రెడ్డి పట్టణ కార్యదర్శి లు మోడెం రాజు, బల్సుకూరి రాజేష్ యువ మోర్చా పట్టణ అధ్యక్షుడు రాచ పల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరుపా రాణి రాపర్తి అఖిల్ బొజ్జ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## గాజుల రామారం చౌరస్తాలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 09:** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని 125 వ డివిజన్ గాజుల రామారం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర కేకేసి వైస్ చైర్మన్ గంగుల అంజలి యాదవ్ అధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అవిజె జేమ్స్ డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, పండరి రావు , సంతోష్ ముదిరాజ్, శ్రీధర్ రెడ్డి, ఈశ్వర్, బల్ రెడ్డి, అజయ్, నరేందర్ రెడ్డి వేణు గౌడ్, శ్రీనివాస్ గుప్తా బుచ్చి రెడ్డి, అనిల్ రెడ్డి, రహీమ్ , ఖలీమ్, గఫ్ఫార్ అనిల్ అరుణ్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు లలిత ఫారీన్ ఖాన్ శ్యామల శ్రీలత శైలజ, శారద వెంకట లక్ష్మి, లత అశ్విని తదితర కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

## వార్డుల్లో నూతన బూత్ కమిటీలను నియమించిన కోరుట్ల బిజెపి శాఖ



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబరు 09:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో యెకిన్ పూర్ అర్బన్ కాలని హనుమాన్ నగర్ భీముని దుబ్బ తదితర వార్డుల్లో నూతన బూత్ కమిటీలు నియామకం చేశారు ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు, బింగి వెంకటేష్, పట్టణ ఇన్చార్జి, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాచకొండ యాదగిరి బాబు, పట్టణ ఉపాధ్యక్షులు,ముల్క ఆంజనేయులు, ఎర్ర రాజేందర్, గుద్దేటి రాజేందర్, బూత్ అధ్యక్షులు, తోట దుర్గా ప్రసాద్, చెట్ పెల్లి మమత ఓం ప్రకాష్, మణి రాజ్, నెమురి విజయ్ కుమార్, పత్తి సురేష్, ఎర్ర హారిక,జాగిలం శంకర్, బూత్ కమిటీల సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమాచార హక్కు చట్టం

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ**

**షణ్ముఖ వెలుగు మరిపెడ ప్రతినిధి డిసెంబర్ 09:** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా ముచ్చర్ల మల్లేష్ ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతో పాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన ముచ్చర్ల మల్లేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారు నికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమీషనర్ విధిస్తారు అని అన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, తెలంగాణ మహిళా కార్యనిర్వహక అధ్యక్షురాలు జి.ప్రియ రెడ్డి,రాష్ట్ర మహిళా సంయుక్త కార్యదర్శి ఎర్రబెల్లి ప్రగతి,గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, రాసునూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన నాయకులకు ఘనంగా సన్మానం





**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి డిసెంబరు 09:** ఇటీవల జరిగిన తెలంగాణ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గ నాయకులను సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ ల ఆధ్వర్యంలో మెట్ పల్లిలోని తమ నివాస పార్టీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరంచంద్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ఇదే ఒరవడిని కొనసాగిస్తూ పనిచేయాలని పిలుపునిచ్చారు
అనంతరం గెలిచిన అభ్యర్థులు మాట్లాడుతూ గెలుపే లక్ష్యంగా తమను ప్రోత్సహిస్తూ తమ గెలుపుకు కారణమైన కొమిరెడ్డి కరంచంద్, విజయ్ ఆజాద్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమిరెడ్డి రాంచందర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, ఎర్రోళ్ల హనుమాండ్లు, ఎండి రైస్ అల్లూరి గంగారెడ్డి సురభి అశోక్,ఖాజా అజీమ్, బోయిని హనుమాండ్లు,షేర్ భరత్ గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆలేరు లో ఘనంగా సోనియా గాంధీ జన్మ దినోత్సవ వేడుకలు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి డిసెంబర్ 09:** సోనియా గాంధీ 78 వ పుట్టిన రోజు సందర్భంగా ఆలేరు పట్టణంలోని ఇందిరా కాంగ్రెస్ భవన్ ప్రాంగణంలో సోమవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఆమె చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి జాతీయ నాయకులు జనగామ ఉపేందర్ రెడ్డి డిసిసి అధ్యక్షులు ఆండెం సంజీవరెడ్డి మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ నీలం పద్మ మండల అధ్యక్షులు కొంద్రాజు వెంకటేశ్వర రాజు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ అధ్యక్షుడు ముదిగొండ శ్రీకాంత్ సీనియర్ నాయకులు ఎమ్మెస్ విజయ్ కుమార్ నీలం వెంకటస్వామి ఎగ్గిడి శ్రీశైలం వల్లెపు ఉప్పలయ్య ఆలేటి అనిల్ మన్నే సంతోష్ దూడల రాజశేఖర్ బీజని భాస్కర్ కలకుంట్ల లోకేష్ జుకంటి సంపత్ మల్లెల శ్రీకాంత్ అంగిడి ఆంజనేయులు వట్టి పల్లి శ్రీనివాస్ బయ్యా జ్ఞానేందర్ కాసుల భాస్కర్ జెట్ట సిద్దులు కూళ్ళ నరసింహులు ఆలేటి పాండు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట లో సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలు

**పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్**



**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి డిసెంబరు 09:** జమ్మికుంట పట్టణంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత నాలుగు కోట్ల ప్రజల అరవై యేండ్ల కలను సాకారం చేసిన శ్రీమతి సోనియా గాంధీ 78 వ పుట్టినరోజు వేడుకలు జమ్మికుంట పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రం సతీష్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పరశు రామారావు కిసాన్ సెల్ అధ్యక్షులు పూదరి రేణుక మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి పూదరి శివ పాతకాల అనిల్ పంజాల అజయ్ మైస మహేందర్ రాజేశ్వరరావు రామ్ రాజబాబు తిరుపతి శ్రీనివాస్ బుడిగె శ్రీకాంత్ తోట స్వప్న పిడుగు భాగ్య లింగా రావు దొడ్డ సదానందం దొడ్డ శ్రీకాంత్ మైస రమేష్ పింగిలి రాకేష్ బోనగిరి ప్రశాంత్ దేశిని శ్రీనివాస్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం హైదరాబాదులో జరిగే తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణకు హుజురాబాద్ ఇన్చార్జి ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు పట్టణం నుండి భారీ ఎత్తున హైదరాబాద్ కు తరలి వెళ్లారు

## ఆశా లపై ప్రభుత్వ అధికారుల వేధింపులు తగునా



**షణ్ముఖ వెలుగు కుత్బుల్లాపూర్ ప్రతినిధి డిసెంబరు 09:** సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ సాగర్ హోటల్ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఈ దేవదానం పసుల అంజయ్య పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశాలు చాలీచాలని వేతనాలతో బతుకీడుస్తున్నారని చాలా సంవత్సరాల నుండి ఆశా లకు కనీస వేతనం అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యమాలు పోరాటాలు నిర్వహించినా ప్రభుత్వం పెడచెవిన పెడుతుందని కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించింది ఆశా లేనని ఇప్పటికీ లెప్రసీ హెచ్ఐవి రోగులను అక్కున చేర్చుకుని వాళ్లకు కావాల్సిన వైద్యాన్ని అందిస్తున్నది ఆశా లేనని అలాంటి ఆశా వర్కర్లను ప్రభుత్వ అధికారులు హీనంగా చూస్తూ ఈసాడింపులకు అవమానాలకు గురి అవుతున్నారని తమ చెప్పు చేతలలో మెలగకపోతే వాళ్ల యొక్క ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని అన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశా లపై పెత్తనం తగ్గించాలని లేని పక్షంలో అధికారులు అనధికారికంగా చేస్తున్న వ్యాపారాలను బహిర్గతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కీలు కాని లక్ష్మణ్, శ్రీనివాస్ ఖలీల్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా పాలెపు శివరామకృష్ణ



**షణ్ముఖ వెలుగు కోరుట్ల టౌన్ ప్రతినిధి డిసెంబరు 09:** స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన ఉపాధ్యాయులు పాలెపు శివరామ కృష్ణ నియామకమయ్యారు హైదరాబాదులో 78 వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. స్వాతంత్ర్యం కంటే ముందు స్థాపించబడిన ఎస్టీ యు సంఘంలో రాష్ట్ర కార్యదర్శిగా సంఘం అభివృద్ధికి, నిర్మాణానికి నా వంతు కృషి చేస్తానని శివరామకృష్ణ అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు పర్వత రెడ్డి, సదానంద గౌడ్ లకు అలాగే జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్ ,బైరం హరి కిరణ్ లకు శివరామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగారపు రవి కార్యదర్శి సీరంచ రవీందర్ , మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజోజి భూమయ్య జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్,కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు నల్ల సాయి కుమార్, కథలా పూర్ మండల అధ్యక్షులు నల్ల రాజ్ కిరణ్, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రవూఫ్ అఖీల్ అహ్మద్, రాజేష్ ప్రభాకర్,రమేష్, మేకల ప్రవీణ్ నరేష్ వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com